

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం । 10 । మార్చి । 2023 । పేజీలు : 9


## ఏపీలో మంత్రి పువ్వాడకు ఘనస్వాగతం



**ఖమ్మం, మార్చి 9(మనం న్యూస్) :** ఓ ప్రైవేట్ కార్యక్రమం నిమిత్తం ఏపీలోని రాజమండ్రి విమానాశ్రయం కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు అక్కడి అధికారులు ఘనస్వాగతం పలికారు. గురువారం సాయంత్రం చేరుకున్న పువ్వాడకు ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ అధికారులు, పలువురు నాయకులు ప్రముఖులు బండి భాస్కర్, శేఖర్, రాము, శ్రీనివాసరావు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

### సీఎం హామీ నిధులతో చేపట్టనున్న...

# అభివృద్ధి పనులు పరిశీలన





**తల్లాడ/కల్లూరు, మార్చి 9 (మనం న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో పరశీలించారు. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీకి మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. తల్లాడ మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్‌బీూవెజ్ మార్కెట్ ఏర్పాటు, ఇండోర్ స్టేడియం, గ్రంధాలయం, సులబ్ కాంప్లెక్స్, టాంక్ బండ్ నిర్మాణము, వాలి బాల్ కోర్టు, వ్యాయామ శాల ఏర్పాటు చేయాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్కు తెలియజేశారు. అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సత్వరమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం తల్లాడలో మరమ్మత్తులు జరుగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ భవనాల పనుల పురోగతిని వారు పరిశీలించారు పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్ రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళిశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవీందర్, తహసీల్దార్ శ్రీలత, ఎమ్.పి.పి. దొడ్డ శ్రీనివాసరావు, జడ్.పి.టి.సి. ప్రమీల, డాక్టర్ రత్న మనోహర్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**కల్లూరులో అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే సండ్ర :** రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పరిశీలించారు. కల్లూరు మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్‌బీూవెజ్ మార్కెట్ ఏర్పాటు, పార్క్, ఓపెన్ జిమ్, సి.సి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజి, గ్రంధాలయం ఏర్పాటు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్కు వివరించారు. అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కల్లూరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సత్తుపల్లి శాసనసభ్యులు సమస్యను వివరించగా ప్రస్తుతం ఉన్న విగ్రాహాన్ని తీయించి కల్లూరు ప్రధాన సెంటర్లో డ్బాబి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని త్వరిత గతిన ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను

2లో...

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- 12962 మంది విద్యార్థులకు 72 పరీక్ష కేంద్రాలు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అధికారులతో సమీక్షా సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి) :** విద్యార్థి దశకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నవి 10వ తరగతి పరీక్షలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుపై ఐడిఓసి కార్యాలయంలో విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, రవాణా, విద్యుత్, మిషన్ బగీరథ, ఐటిడిఏ, పంచాయతీ, మున్సిపల్, ఆర్టీసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాలో 334 పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 12962 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసేందుకు 70 ప్రభుత్వ, 2 ప్రైవేట్ మొత్తం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. 72 సిట్టింగ్ స్క్వాడ్, డిప్యూటి తహసిల్దారులు, ఎస్సులతో ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని డిఆర్ఓ కు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ విధించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్సు

2లో...



## మున్నేరుపై రూ.180 కోట్లతో తీగల వంతెన

### ఈపిసి టెండర్ కోసం జీఓ జారీ

**ఖమ్మం, మార్చి 9(మనం బ్యూరో) :** హైదరాబాద్ తరువాత అంతటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగర సిగలో మరో మణిహారం అయిన మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం జీ ఓ నెం.90 ను విడుదల చేసింది. రూ.180 కోట్లతో నిర్మించనున్న తీగల వంతెన కు

2లో...

# మన ఊరు మన బడి పాఠశాలల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## – కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, మార్చి 9 (మనం ప్రతినిధి):** మన ఊరు మనబడి పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం గా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 360 పాఠశాలల్లో మన ఊరు మనబడి కార్యక్రమం కింద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వాటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలకు పెయింటింగ్ వర్క్ జరగాలని అదేవిధంగా డ్యూయల్ డేస్కులు కూడా ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు అలాగే గ్రీన్ బోర్డ్స్ ను కూడా ఫిట్టింగ్ చేయించాలన్నారు. పాఠశాలల అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలు అందించాలని ప్రతివారం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటికే పూర్తయిన పాఠశాలలను ప్రారంభింపజేసేందుకు ఆయా నియోజకవర్గ శాసనసభ్యులకు వివరాలు ఇవ్వాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆర్ అండ్ బి అధికారి తానేశ్వర్ పంచాయతీరాజ్ అధికారి సురేష్ ఈడబ్ల్యూఐడీసీ అధికారి అరుణ్ కుమార్ డిఇ లు ఈ డి ఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఈవీఎం గోదాము ను తనిఖీ చేసిన కలెక్టర్...కె. శశాంక**

ఈవీఎం గోదాము భద్రతలో అశ్రద్ధ తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశించారు.గురువారం మాసవారి తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం. డేవిడ్, కలిసి తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్ తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు.సీసీ కెమెరా గదిలోకి వెళ్లి కెమెరా పనితీరును పరిశీలించారు.కొత్తగా వచ్చిన వివి ప్యాడ్స్ ను తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి రిజిస్టర్ లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారా? లేదా? సిసి కెమెరా పనిచేస్తున్న దా లేదా అన్నది నిరంతరం పర్యవేక్షించాలన్నారు.ముందస్తు అనుమతి లేనిదే ఎవరినీ అనుమతించరాదన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ అనురాధ బాయి, స్థానిక తహశీల్దార్ నాగభవాని,ఎలక్షన్ విభాగం సిబ్బంది రంజిత్, విజయ్ తదితరులు ఉన్నారు.

**పట్టణ అభివృద్ధి కోసం అధికారులు స్థలాలను పరిశీలించి పనులను వేగవంతం చేయాలి....**

మున్సిపల్ అధికారులు, తహశీల్దార్ లతో పట్టణ సుందరీకరణ పనులకు సంబంధించి అధికారులు స్థలాలను గుర్తించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం నాడు కలెక్టర్ చాంబర్లో అదనపు(స్థానిక సంస్థల)కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లకు సంబంధించిన డిపిఆర్ లను పరిశీలించి కొన్ని సెంటర్లలోని రోడ్లకు పలు సలహా సూచనలు చేశారు.అదే విధంగా ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం బయటకు వెళ్లేందుకు గల టూరిస్టు స్పాట్ లని గుర్తించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్విమ్మింగ్ పూల్స్ సంబంధించిన స్థలాలను గుర్తించాలన్నారు, పట్టణంలో మేజర్ పార్క్ కు అనువైన స్థలాన్ని పరిశీలించాలని తహశీల్దార్ ని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న చోట రోడ్లను మరమ్మత్తులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, డి ఈ ఉపేందర్,టిపిఓ నవీన్ కుమార్ తహశీల్దార్ నాగభవాని తదితరులు పాల్గొన్నారు

# యర్రబోయినపల్లిలో 15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

**కల్లూరు, మార్చి 9 (మనం న్యూస్):** మండలంలో యర్రబోయినపల్లి గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిధులుగా ఎంపీపీ బీరవల్లి రఘు ,జడ్పిటిసి కట్ట అజయ్ బాబు పాల్గొని సంయుక్తంగా సీ సీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పది లక్షల రూపాయల నిధులు, జడ్పిటిసి నిధుల నుంచి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పోట్రూ మధు ఇంటి నుండి బొడ్రాయి సెంటర్ వరకు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. ప్రజల సౌకర్యార్థం అవకాశం ఉన్నంతవరకు గ్రామంలో అన్ని వీధులకు సిసి రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో కొన్ని లక్షల రూపాయల సిసి రోడ్లు నిర్మించామని, ఆయన సహకారంతోనే మరెన్నో నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



అమర్లపూడి సామ్రాజ్యం, రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు సింగిశాల ప్రసాద్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్మినేని నరసింహారావు, ఆత్మ డైరెక్టర్ నల్లగట్ల పంతులు,బిఆర్ఎస్ నాయకులు పుసులూరి శ్రీనివాసరావు, పాలడుగు రవి, పోట్రూ బుచ్చయ్య,పోట్రూ శ్రీనివాసరావు మరియు వార్డు సభ్యులు కొమ్మినేని శ్రీనివాసరావు, పోట్రూ రామకృష్ణ ,కొమ్మినేని శ్రీనివాసరావు, కాకర్ల రామకృష్ణ, జెట్టి మురళి, పోట్రూ వెంకట నరసమ్మ, బత్తుల రాము, బిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

## – మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్

**మధిర టౌన్, మార్చి 9 (మనం న్యూస్) :** మధిర పట్టణములోనీ 14వ వార్డు నందు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , కమీషనర్ రమాదేవి మరియు 14వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వర రావు 'కంటి వెలుగు' కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది. వార్డు ప్రజలందరూ కంటి వెలుగు క్యాంప్ ను సద్వినియోగం చేసుకోగలరని చైర్ పర్సన్ , కమీషనర్ ,వార్డు కౌన్సిలర్ తెలిపినారు.ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ పృధ్వీ , ఏఎన్ఎమ్ లు లు, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. మన ఊరు మనబడి మరమ్మత్తులు జరుగుతున్న పాఠశాల్లో పరీక్షలు నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి సౌలభ్యం కొరకు అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కొరకు ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని చెప్పారు. కేంద్రం బయట తనిఖీ చేసేందుకు బాలురకు, బాలికలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్, పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, పారిశుద్య కార్యక్రమాలు, మరుగుదొడ్లు నిర్వహణ తీరును పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. ఎండలు కాబట్టి చల్లటి సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక రూములు కేటాయించాలని చెప్పారు. స్క్రైబ్స్ అవసరయ్యే విద్యార్థుల జాబితా ప్రకారం ముందుగానే స్క్రైబ్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు కొరతరాకుండా స్క్రైబ్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు నిర్వహించు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే పర్యవేక్షణ కొరవడుతుందని, తద్వారా సమస్యలు రావడానికి అవకాశం ఉంటుందని, చిన్న పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందిగా నిర్వహించాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే సవరించుకోలేని, సరిదిద్దుకోలేని పొరపాట్లు జరుగుతాయని అప్రమత్తత ముఖ్యమని చెప్పారు. పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లుపై ఆయా కేంద్రాల ఛీఫ్ సూపర్వైజర్ల నుండి చెక్ లిస్టు సేరించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో సలహాలు, సూచనలు కొరకు డిఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని చెప్పారు. గత సంవత్సరం పరీక్షలు చాలా బాగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఎలాంటి మాల్ ప్రాక్టీసెస్ కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రశ్నా, జవాబు పత్రాలను తరలించే సమయంలో పోలీస్ ఎస్కార్ట్ వాహనం ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఈఓ సోమశేఖరశర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, యంవిఐ జయపాల్ రెడ్డి, ఏఆర్ డిఎస్పీ విజయబాబు, విద్యుత్ శాఖ డిఈ వెంకటరత్నం, పోస్టల్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రజిత్ కుమార్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరుపై రూ.180

(మొదటి పేజీ తరువాయి)

సంబందించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈపిసి టెండర్ ను ఖరారు చేస్తూ జీఓ జారీ చేశారు. టెండర్ ను అప్రూవ్ చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. కన్వీనర్ గా రవీందర్ రెడ్డి(ఈ ఎన్ సి, ఆర్ అండ్ బి), కో కన్వీనర్ గా గణపతి రెడ్డి (ఈ ఎన్ సి, ఆర్ అండ్ బి), సభ్యులు గా సతీష్( సి. ఈ. ఆర్ అండ్ బి), మధుసుధన్ రెడ్డి ( సి. ఈ. ఆర్ అండ్ బి) లను నియమించింది. మొత్తం 420 మీటర్ల పొడవైన ఈ బిడ్జి నిర్మాణంలో 300మీటర్ల తీగల వంతెన ఉంటుందని, హైదరాబాద్లోని దుర్గంచెరువు హైలెవల్ తీగల వంతెన నమూనాలో ఈ బ్రిడ్జి నిర్మాణం జరగబోతుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నిర్మాణ పనుల టెండర్ కొరకు జీఓ ను జారీ చేయడం పట్ల ఖమ్మం ప్రజల తరుపున ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం హామీ నిధులతో...

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్ రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళీశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవికుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఎమ్.పి.పి. రఘు, జడ్.పి.టి.సి. అజయ్కుమార్, సర్పంచ్ లక్కినేని నీరజ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి : ఐద్వా

**మధిర, మార్చి 9 (మనం న్యూస్):** చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని ఐద్వా రాష్ట్ర నాయకులు బుగ్గ వీటి సరళ డిమాండ్ చేశారు.గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక శీలం పుల్లారెడ్డి డిగ్రీ కళాశాల నందు ఐద్వా జిల్లా నాయకురాలు మండవ ఫణీంద్ర కుమారి అధ్యక్షతన మహిళా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గ వీటి సరళ, బండి పద్మ మాట్లాడుతూ మహిళలకు పని ప్రదేశంలో ఎనిమిది గంటల పని విధానాన్ని అవలంబించాలని, విద్యాలయాల్లో ర్యాగింగ్ పేరుతో విద్యార్థులపై జరుగుతున్న ఆగడాలను నివారించాలని, విద్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 33% రిజర్వేషన్, చట్ట సభల్లో కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సమాజంలో మహిళలపై వివక్షత, మహిళలకు వరకట్నం లాంటి మూఢవిశ్వాసాలు కొనసాగుతున్నాయని వాటిపై ప్రభుత్వం మహిళలను చైతన్యవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శీలం పుల్లారెడ్డి డిగ్రీ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టుదలతో కూడిన విద్య అవలంభించాలి

## – పర్సా పట్టాభి రామారావు



**కారేపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** విద్యార్థులు పట్టుదలతో కూడిన విద్య అవలంభించాలని తద్వారా తాము ఎంచుకున్న లక్ష్యాలు సులువుగా చేరుకోవచ్చని కోటమైసమ్మ ఆలయ, పర్సా అనంతరామయ్య ట్రస్టు చైర్మన్ పర్సాపట్టాభిరామారావు అన్నారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టాభిరామారావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు. ఉపాధ్యాయుల తపనకు తోడు విద్యార్థులు సైతం తోడైతే ఉన్నతమైన లక్ష్యాలు సాధించవచ్చన్నారు. కళాశాలలో స్టడీ మెటీరియల్ కోసం 25వేలు అందచేయడం సంతోషంగా ఉందని, వచ్చే సంవత్సరం మరింత ఉన్నంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులతో మాట్లాడి విరాళం అందచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్పోర్ట్ బహుమతులను ప్రముఖ వ్యాపార వేత్త సురేష్‌బూబ్, మంజుల దంపతులు అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలనే ఉద్దేశ్యంతో కఠినంగా వ్యవహరిస్తారని, వాటిని తప్పుగా బావించకూడదన్నారు. వారి కలలు నిజం చేసే విధంగా కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ సింహాచలం మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సహకరించి విరాళం అందచేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగి ఎల్లప్పుడూ తమ కళాశాలకు సహాయ సహాకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు జయప్రకాశ్, దుర్గా ప్రసాద్, మోహన్‌రావు, పార్ధసారధి, యాకయ్య, బాబురావు, విజేందర్, లక్ష్మినారాయణ, రాంబాబు, వనిత, కవిత, యాకూబ్ పాషా, సుదీర్, రజని, కృష్ణవేణి, సతీష్, మల్లిక, పద్మావతి, నరసింహారవు, ప్రసాద్, ఖాసిం, వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శుచి, శుభ్రత పాటించి ప్రజలకు చేరువకావాలి

## – ఫేమస్ బేకరీని ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాములు నాయక్



**వైరా, మార్చి 9 (మనం న్యూస్) :** శుచి,శుభ్రత పాటించి నాణ్యమైన తిను బండారాలను అందించి వైరా ప్రజానీకానికి చేరు అవ్వాలని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సూచించారు.. మున్సిపాలిటీ కేంద్రమైన వైరా పాత సెంటర్ నందు కేరళ వారిచే ఏర్పాటు చేయబడిన ఫేమస్ బేకరీ ని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ గురువారం ప్రారంభించారు.. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా పట్టణంలో ఇంతటి చక్కటి బేకరీనీ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం, బేకరీ యాజమాన్యం,వైరా ఏసిపి రెహమాన్,పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, సీఐ సురేష్,సీనియర్ నాయకులు అండ్ కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ,సీనియర్ నాయకులు అండ్ కౌన్సిలర్ డాక్టర్



కోటయ్య, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మాటపోతుల సురేష్,జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు, మచ్చా బుజ్జి, సీనియర్ నాయకులు మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ,కో ఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, వైరా ఎస్సై వీరప్రసాద్,దేవస్థానం చైర్మన్లు ఎనగంటి కృష్ణ ,మిట్టపల్లి సత్యంబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, పట్టణ నాయకులు సూర్యదేవర శ్రీధర్ ,ఎదునూరి శ్రీనివాసరావు, మణిదీప్, దాసరి శ్రీను, కంచర్ల నాగేశ్వరరావు ,రమేష్, వాసు పాల్గొన్నారు.

# దళిత బంధుపై ఎటువంటి మార్గదర్శకాలు రాలేదు

## – దళారులను నమ్మి మోసపోవద్దు : ఎంపీడీఓ చంద్రశేఖర్



**కారేపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితుల అభివృద్ధి కోసం చేపట్టిన రెండవ విడత దళిత బంధు పథకంపై ప్రభుత్వం వద్దనుండి ఎటువంటి మార్గదర్శకాలు రాలేదని సింగరేణి మండలం ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అన్నారు. గురువారం కారేపల్లి లోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ దళిత బంధుపై రకరకాల కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రెండో విడత దళిత బంధు పథకం పై ఉన్న అపోహలను తొలగించేందుకు మండల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారన్నారు. దళిత బంధు పథకం అనేది ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేసే శక్తివంతమైన వ్యవస్థతో నిండి ఉందన్నారు. రెండో విడత దళిత బంధు ఇస్తామంటూ గ్రామాల్లో కొందరు దళారుల అవతారం ఎత్తి డబ్బులు దండుకుంటున్నట్టు వినిపిస్తున్నాయన్నారు. ఇటువంటి వాటిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. దళారుల నుంచి రక్షించేందుకు మండలంలోని గ్రామాలలో దళిత వాడలలో స్వయంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వీటి యొక్క విధి విధానాలను వివరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు దళిత బంధు పథకంపై అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశానన్నారు. మొదటి విడత దళిత బంధు పథకాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేకమైన యాప్ ఉందని ఈ యాప్ ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయా యూనిట్ల పరిధిలోని పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించి తమ నివేదికను ఇవ్వాల్సి ఉంటుంది అన్నారు. తాను సైతం వ్యక్తిగతంగా లబ్ధిదారుల యూనిట్లను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# చిన్నారికి వైరా ఎమ్మెల్యే ఆశీర్వాదం



**వైరా, మార్చి 9 (మనం న్యూస్) :** వైరా ఎమ్మెల్యే వ్యక్తిగత సలహాదారుడు నరేష్ కుమారుడి అక్షరాభ్యాసం కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరయ్యారు ..శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే తన సతీమణితో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి దీవించారు.. ముందుగా ఎమ్మెల్యే దంపతులు షిరిడి సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి , వైరా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటాపోతుల సురేష్,మణిదీప్, దాసరి శ్రీను, పి ఎ లక్ష్మణ్, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రేగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ఆళ్లపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** రేగ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి రేగ క్రికెట్ టోర్నమెంట్ గురువారం మండల కేంద్రంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, ఎస్ఐ రతీష్, బిఆర్ఎస్ అధ్యక్షులు పాయం నరసింహారావు, హాజరై టోర్నమెంట్ ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు క్రీడలు శరీరక మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని శరీరకంగా ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా దోహదపడతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువకుల మధ్య తత్సంబంధాలు మెరుగుపడతాయని వారన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షేక్ బాబా, గౌరవమైన సుబ్బారావు, వేమూరి రాంబాబు, నరేడ్ల ప్రవీణ్, గోగేల ప్రేమకళ, కొమరం సతీష్, ఆదాం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు,

# రౌడీ షీటర్లకు ఏఎస్పీ కౌన్సిలింగ్



**భద్రాచలం, మార్చి 9 (మనం న్యూస్ ) :** భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు, శాంతి భద్రత సమస్యల పట్ల సహకరించాలని కోరారు, మంచి ప్రవర్తన కలిగిన రౌడీషీట్ల ను పరిశీలించి క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్ పాల్గొన్నారు.

# మన ఊరు – మన బడి పనులకు శంకుస్థాపన

**ఆళ్లపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని హై స్కూలు ఆవరణంలో మన ఊరు మనబడి భవనాన నిర్మాణానికి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య ఎంఈఓ కృష్ణయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం వీరన్న, ఉపాధ్యాయులు భూక్య రమేష్,టిఆర్ఎస్ నాయకులు ఎండి కయ్యుం, నరెడ్ల ప్రవీణ్, కొమరం నరసింహారావు, పునెం కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు,



# ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎంపీపీ రేగా కాళిక

## – నాణ్యమైన విద్య అందించాలి.. : సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు..



**కరకగూడెం, మార్చి 9 (మనం న్యూస్):** కరకగూడెం పరిధిలోని బట్టుపల్లి పడిగాపురం ప్రభుత్వ పాఠశాలను ఎంపీపీ రేగా కాళిక ఆకస్మిక తనకి నిర్వహించారు. బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ తోలేం నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీను తో కలిసి పరిశీలించారు. మోడల్ స్కూల్ గా ఎంపికైన బట్టుపల్లి ఉన్నత పాఠశాల ఆవరణం, తరగతి గదులు, అంగనవాడి పాఠశాల, ప్రైమరీ పాఠశాల పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు సరిత ను వివరాల అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత విద్యా బోధన పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు సాయంత్రకాలంలో వారికి అందిస్తున్న అల్పాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ. పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని పదవ తరగతి పిల్లలు 100% ఉత్తీర్ణత సాధించాలని ఆమె అన్నారు. మోడల్ స్కూల్ గా ప్రభుత్వం గుర్తించడంతో విద్యార్థుల సంఖ్య పెంచాలని. గ్రామాలలో వెళ్లి విద్యార్థులను బడికి వచ్చే విధంగా మొబలైజేషన్ చేయాలని మన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలలు అందంగా తీర్చిదిద్దుతున్నారని ఉపాధ్యాయులు పిల్లలను అంతే క్రమశిక్షణతో ఉన్నత విద్యలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని వారిని ప్రయోజకులు చేయాలని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఉన్నతాధికారులు సమయపాలనపై శ్రద్ధ పెట్టాలని కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయానికి రావడం లేదని ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మండలంలోని అన్ని పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీను ప్రధానోపాధ్యాయురాలు సరిత, కార్యదర్శి శ్రీజ, పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ వచ్చిందోచ్....



**అశ్వారావుపేట, మార్చి 9 (మనం న్యూస్) :** అశ్వరావుపేట పంచాయతీ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు వేసి చూస్తున్న సెంట్రల్ లైటింగ్ నాలుగు లైన్ల రహదారికి కళ నేటికీ నెరవేరినట్టు అస్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు తెలిపారు వివరాల్లోకి వెళ్తే అశ్వరావుపేట రింగ్ రోడ్డు నుంచి బూర్గంపాడు వెళ్లే రహదారికి ఇరువైపులా నాలుగు రోడ్ల నాలుగు లైన్ల రోడ్డు విస్తీర్ణంతోపాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం 15 కోట్ల 75 లక్షల రూపాయలు 1.5 కిలో మీటర్లు వెచ్చించినట్టు తెలిపారు. ఈ సెంట్రల్ లైటింగ్ అశ్వరావుపేటకు తీసుకువచ్చినందుకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును పార్టీలకు అతీతంగా పలువులు ప్రజలు రాజకీయ నాయకులు కొనియాడారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్)** : తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి హైస్కూల్ లో ఇంపాక్ట్ ఫౌండేషన్ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో జల్లేపల్లి స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ పాడ్స్ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో జల్లేపల్లి వాస్తవ్యుడు,సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ సందరబోయిన పవన్ అండ్ టీమ్ మెంబెర్స్ సంస్థ తరుపున గురువారం పిల్లలకు అందజేయడం జరిగింది. అలాగే స్టడీ స్కిల్స్, టైమ్ మానేజ్మెంట్, గోల్స్,ఎగ్జామ్స్ ప్రేపరషన్ అండ్ మంచి మార్కులు సాధించుటకు, ఇంపాక్ట్ సభ్యులు ఎన్.వెనకటేశ్వర్లు మరియు ఎం.రవీందర్ పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు పెంచే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందించ దగినవిషయమని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన సందరబోయిన పవన్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల.వీరభద్రం, ఈడబోయిన సైదులు, పుల్లూరి పరమేశ్వరావు, అన్నేపర్తి అశోక్ మార్కెటింగ్ మిత్రులు, గ్రామపెద్దలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భట్టుపల్లిలో కంటి వెలుగు శిబిరం

## ప్రారంభించిన ఎంపీపీ



**కరకగూడెం, మార్చి 9 (మనం న్యూస్):** కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామం నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కళ్ళజోల్ల పంపిణీ చేసిన ఎంపీపీ రేగా కాళిక, సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు పథకం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని, కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం మొదటి దశ విజయవంతమైనదని, వృద్ధుల కోసం,కంటి వెలుగు సమస్యలు ఉన్న వారికి వారి జీవితాలలో వెలుగు నింపాలని ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు, ప్రజలు ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పటివరకు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదు అన్నారు, తెలంగాణలో అమలవుతున్న దళిత బంధు రైతు బంధు, రైతుబంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, ఒంటరి మహిళ పెన్షన్లు వంటి పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు బైరిశెట్టి దుర్గా నరేష్,సర్పంచ్ తోలేం నాగేశ్వరావు, కార్యదర్శి, శ్రీజ,సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ,వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 11న ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

## – ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. ప్రవీణ్



**ఖమ్మం, మార్చి 9 (మనం న్యూస్)** : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి పట్టణ స్థాయిలో నిర్వహించినటువంటి పదో తరగతి టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులకు ఈ నెల 11వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు మంచి కంటి హాల్లో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. మండల పట్టణ స్థాయిలో జరిగినటువంటి పరీక్షలో అత్యధికంగా ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయి పరీక్షను పెడుతున్నామని వ్యక్తం చేశారు .జిల్లా స్థాయిలో నిర్వహించేటువంటి పరీక్ష కూడా సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు సమయానికి హాజరై టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయవలసింది ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు షరీఫా, వీరేందర్, ఉపేందర్, సునీల్, శ్రావ్య ,సమీరా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఏ మదన్‌లాల్ పర్యటన

## – వివాహ వేడుకలకు హాజరు



**కారేపల్లి రూరల్, మార్చి 9 (మనం న్యూస్)** : వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ గురువారం కారేపల్లి మండలంలో పర్యటించారు. చర్లపల్లి, గాదెపాడు, మొట్లగూడెం, ఎర్రబోడు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వధువరులను ఆశీర్వదించారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్కరిని అప్యాయంగా అవ్వ బాగున్నారా అయ్యా ఎలా ఉన్నారు.. ఆరోగ్యం ఎలా ఉందంటూ పలకరింపులతో పర్యటన సాగింది. గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా... ముఖ్యమంత్రి కేసీఆర్కు మళ్లీ మీ ఆశీర్వాదం కావాలంటూ వేడుకున్నారు. పేదలకు ఏ ప్రభుత్వం అమలు చేయని పథకాలను తీసుకవచ్చి అమలు చేస్తుందని ప్రజాఆశీర్వాదం మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, మాజీ రైతు బంధు మండల కన్వీనర్ హన్మకొండ రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు భూక్య చందు నాయక్ జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, నాయకులు అజ్మీర నరేన్, బర్మావత్ కోటి ధరావత్ వికాస్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క ఆస్తులపై విచారణ జరపాలి : ఆప్

**ఖమ్మం, మార్చి 9 (మనం న్యూస్)** : సీయల్పి నేత మల్లు భట్టి విక్రమార్క ఆస్తులపై సిబిఐ తోగాని,సిఐడి తో గానీ నిజాయితీ ఉంటే విచారణ జరిపించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం పార్లమెంటు ఇన్చార్జి నల్లమోతు తిరుమలరావు నేడు ఒక ప్రకటనలో కోరారు. మల్లు భట్టి విక్రమార్క మీడియా తో గురువారం మాట్లాడుతూ అవినీతి ని ఊడ్చపారేస్తా మన్న కేజ్రీవాల్, కవిత అవినీతి పై విచారణ సాగించాలని ఆయన డిమాండ్ చేయడం ఆత్మహత్యాసాధృశ్యం.డిల్లీ, పంజాబ్ లో పుట్టగతులు లేకుండా తమ పార్టీని ఊడ్చి పారేసిన చీపురు గురించి అప్పుడే మర్చిపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఆఫ్ అవినీతి గురించి మాట్లాడున్న బట్టి సూర్యుడు పై ఉమ్మేయడం లాంటిదేనని తెలిపారు. మల్లు అనంతరాములు చనిపోయిన రోజు ఖాళీ చేతులతో వచ్చిన భట్టికి, ఆయన బినామీలకు నేడు వందల కోట్ల ఆస్తులు ఎక్కడ నుండి వచ్చాయి, ?ఏ శ్రమ చేసి సంపాదించారో స్వయంగా విచారణకు ఆదేశించుకుంటే ఆయన నిజాయితీ ని ఒప్పుకుంటామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తమ నేతలు సోనియా గాంధీ,రాజీవ్ గాంధీ లపై బీజేపీ సిబిఐ విచారణ ను ఇదే విధంగా చూస్తారా?అని ప్రశ్నించారు. కాంగ్రేసు అంతర్గత విభేదాలు కప్పిపుచ్చుకోవడం కోసం అవినీతి కి వ్యతిరేకంగా పుట్టిన ఆఫ్ పై పనికిమాలిన విమర్శలు మానుకోవాలని సూచించారు.

# సింగరేణి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ వితరణ



**సత్తుపల్లి టౌన్, మార్చి 9 (మనం న్యూస్):** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు అభ్యర్థన మేరకు రాబోయే అకాడమిక్ ఇయర్ కు ముందస్తుగా కిష్టారం ఓసి పీవో నరసింహారావు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు , పానెం ఈశ్వర్ పాల్గొని అన్ని విధాల ఉనికిని కోల్పోయిన కిష్టారం గ్రామాన్ని సింగరేణి సంస్థ దత్తత తీసుకొని నాణ్యమైన విద్య , ఉపాధిని అందజేయాలని విన్నవించారు. వినతిని స్వీకరించిన పిఓ నరసింహారావు ఈ విషయంపై ఉన్నతాధికారులతో సమీక్షించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్ సందీప్ , అధ్యాపకులు బోళ్ళ.కుమారి, రామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.



## దమ్మాయిగూడెంలో నిరుపయోగంగా ఎస్సార్ పెట్రోల్ బంక్

**తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్) :** మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో వరంగల్– ఖమ్మం జాతీయ రహదారి వెంబడి ఉన్న ఎస్సార్ పెట్రోల్ బంక్ సంవత్సర కాలంగా నిరుపయోగంగా ఉంది దమ్మాయిగూడెం పరిసర ప్రాంతాల ప్రజలకు రైతులకు వాహనదారులకు ఎంతో సౌకర్యంగా ఉండేందుకు అధికారులు బంకుకు అనుమతులు ఇవ్వగా యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల సంవత్సరాలుగా బంకు మూతపడటంతో స్థానిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సుదీర్ఘ ప్రాంతాల నుంచి దమ్మాయిగూడం గ్రామంలో బంకు ఉంటుందిలే అని వాహనదారులు బంకు రాగానే అది నిరుపయోగంగా ఉండటంతో బ్లాకులో పెట్రోల్ డీజిల్ కొని లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన వాహనాలు రిపేరుకొస్తున్నాయి కల్తీ పెట్రోల్ డీజిల్ వాడడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా దమ్మాయిగూడెం ఎస్ ఆర్ కంపెనీ వారితో యాజమాన్యానికి ఉన్న అనుమతులు రద్దుచేసి వెంటనే పెట్రోల్ బంకును వేరే వారికి అప్పగించి బంకును తెరిపించాలని సంబంధిత అధికారులను దమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరావు ప్రజలు కోరుతున్నారు.

## కేసీఆర్‌ను బలహీనపరిచేందుకే కవితకు ఈడీ నోటీసులు

### – కేంద్ర దర్యాప్తు సంస్థలను బిజెపి నిర్వీర్యం చేస్తుంది
### – కేసీఆర్‌కు అండగా తెలంగాణ సమాజమంతా ఉంది : ఎంఎల్ఏ వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి) :** కేసిఆర్ ను బలహీనపర్చాలనే ఉద్దేశ్యంతో కవితకు ఈడి నోటీసులిచ్చిందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఘాటుగా విమర్శించారు. గురువారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వనమా మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ ని ఎదుర్కొలేకనే బిజేపి కుట్రలు చేస్తోందని, ఈ నేపథ్యంలోనే, కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలదోయాలనే బిజేపి దురాగతాలు చేస్తోందని, బిజేపి బ్లాక్ మెయిల్ రాజకీయాలను తిప్పి కొడతామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన కేసిఆర్ కుటుంబాన్ని అభాసుపాలు చేయాలనే , బిజేపి ప్రభుత్వం కేసిఆర్ ను టార్గెట్ చేసిందని విమర్శించారు. కేసిఆర్ కుటుంబాన్ని ఇబ్బంది పెడితే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కుట్రలు , కుతంత్రాలతో రాష్ట్రంలో అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో బిజేపి పన్నగాలు అనుతోందని విమర్శించారు. ఎన్ని కుట్రలు , కుతంత్రలు చేసినా , ఎన్ని పన్నాగాలు పన్నినా , బిజేపి తల క్రిందులైనా తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అధికారంలోకి రాలేదని సవాల్ చేశారు. దేశంలో ప్రతిపక్షం లేకుండా చేయాలన్నదే బిజేపి కుట్ర పన్నుతోందని, దేశంలోని ప్రతిపక్ష పార్టీలను ఇబ్బందులకు గురి చేయడమే మోడి లక్షంగా పెట్టుకున్నారని, ఈడి , బోడిలను లెక్క చేసేది లేదని పేర్కొన్నారు. బిజేపి కక్ష సాధింపు చర్యలపై దశల వారీగా బిఆర్ఎస్ ఆందోళనలు చేస్తుందని తెలిపారు. నియంతలకే దిక్కు లేదని, అందులో మోడి ఎంత అని? ప్రశ్నించారు. దేశంలో బిఆర్ఎస్ బలపడకుండా ప్రధాని మోడీ , అమిత్ షా కుట్రలు పన్నుతున్నారని, తాటాకు చప్పుళ్ళకు బెదిరేది లేదని తెలిపారు. కేసిఆర్ కుటుంబం వెనుక తెలంగాణ సమాజం అండగా ఉందని, మహిళా దినోత్సవం రోజున ఎంఎల్సి కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం మహిళలను కిం పరచడమేనని పేర్కొన్నారు. బిజేపి నిరంకుశ విధానాలను మనుకోకపోతే తెలంగాణ తడాఖా చూపెడతామని హెచ్చరించారు. ఎం ఎల్ సి కవితను అరెస్ట్ చేయాలనే కుట్ర పన్నుతోందని, అదే జరిగితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో వైస్ జెడ్పి చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ దామోదర్ యాదవ్, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, ఏం సి చైర్మన్ భూక్యా రాంబాబు, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, సర్పంచులు భూక్యా పద్మ, పద్మ, రతన్ లక్ష్మీదేవి పల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, కో అప్షన్ సభ్యులు జక్కుల సుందరరావు, ఆత్మ కమిటీ సభ్యులు శేషాద్రి వినోద్, మాజీ జెడ్పిటీసీ దిశ కమిటి సభ్యులు గిద్ద పరంజ్యోతి, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పీడిత ప్రజల ఆశాజ్యోతి, ప్రజా నాయకులు రాయల నాగేశ్వరరావు

### – సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు




**తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్) :** ప్రజానాయకుడు అలుపెరగకుండా ప్రజా ఉద్యమాల్లో నిలిచినవాడు, నిర్బంధాలు, టాడా కేసులను,దాడులను లెక్కచేయని ధీ రవంతుడు, తాను నమ్మినని రాజకీయ సిద్ధాంతం విశ్వాసాల వెనుక దృఢ చిత్తంతో నిలిచిన వాడు, నిస్వార్థ జీవి, పిండి ప్రోలు గ్రామానికి నాలుగు సార్లు సర్పంచిగా ఒకసారి ఎంపీటీసీగా గెలిచే ప్రజలకు సేవ చేసినవాడు, గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేసిన వాడు రాయల నాగేశ్వరరావు అని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు కొనియాడారు. గురువారం పిండిప్రోలు లో రాయల వెంకటనారాయణ భవనంలో పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావుసంతాప సభను గురువారం నిర్వహించారు.రాయల నాగేశ్వరరావు బుధవారం గుండెపోటుతో అకాల మృతి చెందారు. గురువారం ఆయన అంత్యక్రియలు సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో పార్టీ మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. హాజరైన ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభ ముఖ్య వక్తగా హాజరైన పోటు రంగారావు ప్రసంగిస్తూ, రాయల నాగేశ్వరరావు పెదనాన్న రాయల వెంకట నారాయణ, తండ్రి గోపాలకృష్ణయ్య లు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, ఈ ప్రాంత ప్రజా నాయకులు కమ్యూనిస్టు యోధులు, గేరిల్ల దళాలను కలిసి నడిచిన వారు అని ఆయన అన్నారు. వీరి ప్రభావం వీరి కుటుంబంమీద,గ్రామం మీద, గ్రామాల మీద ఉన్నదని ఆయన అన్నారు.వీరిరెండవ అన్న ఆయన సుభాష్ చంద్రబోస్ రవన్న 1967 నుండి ప్రభావంతో విప్లవద్యమ ప్రవాహములు కలిసి పోయినాడనీ, ఆయన ప్రభావం వీరి కుటుంబంలో పెద్దవాడు రాయలప్పయ్య రాయల నాగేశ్వరరావు మీద, చంద్రశేఖర్ మీద ఉన్నదని అన్నారు. ఆ ప్రభావంతో వీరంతా ఆ రాజకీయ పార్టీని ఎంచుకున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికయి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశాడని, హైస్కూలు, జూనియర్ కళాశాల నిర్మాణానికి కృషి చేశాడని, గ్రామపంచాయతీ, సంత నిర్మాణం, కాంప్లెక్స్ నిర్మాణానికి, మంచినీటికీ పిండిప్రోలు ఊర చెరువు నుండి తెట్టెలపాడు చెరువు నుంచి పైప్ లైన్ కోసం కృషి చేశారని అన్నారు. ఈ అభివృద్ధిని చూసిన జపాన్ బృందం 1996లో పర్యటించి ఎంతో కీర్తించారని అన్నారు. నాగేశ్వరరావు పార్టీ నాయకుడిగా ఎదిగిన క్రమంలో పోలీసులు ఎన్నో కేసులు పెట్టారనీ స్టేషన్లలో చిత్రహింసలు పెట్టారనీ, తాళ్లచెరువు కేశవపురం గ్రామస్తులతో కలిపి టాటా కేసులు జైల్లో బంధించారని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా భయపడకుండా పార్టీ కోసం ధ్రు డంగా నిలబడ్డారని, పార్టీనీ నిలబెట్టారని ఆయన అన్నారు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు రాయల రమ ప్రసంగిస్తూ, 4 పర్యాయాలు గ్రామ సర్పంచిగా పని చేశారన్నారు . ఒకసారి ఎంపీటీసీగా ఎన్నికయ్యారనీ, 1973 నుండి పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ప్రజా మన్న నలు పొందిన నాయకుడుగా ఎదిగాడన్నారు . నిత్యం ప్రజలతో కలిసి మెలిసి ఉండేనాయకులనీ ,ప్రజా నాయకుడనీ . కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు పిండిప్రోలు రాయల గోపాలకృష్ణయ్య గార్ల మూడవ కుమారుడనీ, వీరి కుటుంబంలోని రాయల వెంకట నారాయణ,వీరి తండ్రి రాయల గోపాలకృష్ణయ్య తెలంగాణ సాయుధ రైతాంగపోరాట యోధులన్నారు.పిం డిప్రోలు ప్రాంత ఉద్యమ విస్తరణకు ఎనలేని కృషి చేసిన వారనన్నారు . రవన్న ట్రస్ట్ జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య ప్రసంగిస్తూ,ప్రజాగెరిల్ల దళాలలో పన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)స్ఫూర్తితో కామ్రేడ్ రాయల నాగేశ్వరరావు తన హెచ్ ఎస్ సి చదువు తర్వాత విప్లవ రాజకీయాల వైపు ఆకర్శితుడై గ్రామాన్ని పరిసర గ్రామాలను పార్టీ వెనుక నిలపెట్టడంలో అచంచల కృషి చేశాడన్నారు . ఈ సంతాప సభలో ఎమ్మెల్సీ తాతా మధు,ఇల్లందు మాజీ ఎం ఎల్ ఏ గుమ్మడి నరసయ్య,ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు,ఇఫ్ట్ జాతీయ నాయకులు పీ ప్రసాద్, న్యూ డెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు టీ సుధాకర్, న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, పుసులూరి నరేందర్, సిపిఐ జిల్లా నాయకులు అడపా రామకోటయ్య, సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, దొండేటి ఆనందరావు,ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా నాయకులు ఆర్ శివలింగం, సీ వై పుల్లయ్య, బండెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, జి రామయ్య, ఆవుల అశోక్, పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి,టీ ఝాన్సీ,కుర్రా వెంకన్న, రెంటాల యాదగిరి, మారుతీ మల్లయ్య, పగిడికత్తుల రామదాసు, పోటు నాగేశ్వరరావు, పోటు జోగారావు, చాపల సత్యనారాయణ, పూసులూరి పుల్లయ్య, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కూసు అప్పారావు, పసలాది వెంకన్న గోకినేపల్లి సరోజిని,దొడ్డా వెంకన్న పులుగుజ్జు వెంకటస్వామి,ఆరెంపల వెంకన్న, రాయిండ్ల చిరంజీవి, కలపాల జయమ్మ, పోలేపొంగు ఉప్పలయ్య, బానోత్ శంకర్, గొడుగు విజయ్, తదితరులు పాల్గొన్నారు. భౌతికకాయానికి హాజరైన ప్రముఖులు పుష్ప కుచ్చాల నుంచి శ్రద్ధాంజలి ఘటించారు గ్రామ ప్రజలు వేలాది మంది హాజరై కన్నీరు మున్నీరై విలపించారు. బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులుకుమారుడు రాజా, శ్రీధర్, మల్లిక్ గ్రామంలో నాగేశ్వరరావు భౌతికాయాన్ని ట్రాక్టర్ పైన ఊరేగింపుగా చేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్లు చెప్పారు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు పాటలు డప్పు డ్యాన్స్, మహిళలుపాటలు పాడుతూ ముత్యాలు చేస్తూ నాగేశ్వరరావుకు నివాళులర్పించారు



# అత్యాధునిక సదుపాయాలతో శ్రీశ్రీ హాస్పిటల్

## – ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ, మార్చి 9 (మనం న్యూస్):** అత్యాధునిక సదుపాయాలతో, ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న ఒక సదుద్దేశంతో శ్రీ శ్రీ హాస్పటల్ ప్రారంభించబడిందని ఎమ్మెల్యే వెంకట వీరయ్య అన్నారు. గురువారం తల్లాడ మండల కేంద్రంలో రాయల గోవిందరావు కాంప్లెక్స్ నందు నూతనంగా శ్రీ శ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రారంభించారు . కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండలానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు అత్యాధునిక సదుపాయాలతో అన్నివిభాగాలతో కూడిన హాస్పటల్ ను ప్రారంభించి మండల ప్రజలకు ఆరోగ్యాన్ని పంచాలన్న ఆలోచనతో హాస్పటల్ ఏర్పాటుచేసిన నిర్వాహకులు నిజంగా అభినందనీయులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు,ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,జడ్పిటిసి దిరిశాల ప్రమీల, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవ స్ఫూర్తిని నిత్యం కొనసాగించాలి

## – కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి) :** మహిళా దినోత్సవా జరుపు కోవడానికి ముఖ్య ఉద్దేశం మహిళలకు పురుషులతో సమాన హోదా పొందడమేనని న్యాయమూర్తి అన్నారు. గురువారం గౌతమ్ నగర్,పాత కొత్తగూడెం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పురాణాలలో స్త్రీకి విశిష్ట గౌరవం ఉందని, స్త్రీ సృష్టికి మూలమని మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నతంగా రానిస్తున్నారని అన్నారు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.మంచి నడవడికను అలవర్చుకోవాలని తెలిపారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ రావు మాట్లాడుతూ మహిళలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ ముందుకు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, న్యాయవాదులు తోట మల్లేశ్వర రావు, మెండు రాజమల్లు, కాసాని రమేష్, ప్రిన్సిపల్ రాజేశ్వరి, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, అనురాధ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థులకు సైనిక్ స్కూల్ సీట్లు



**కల్లూరు, మార్చి 9 (మనం న్యూస్):** మండలంలో శ్రీ గాయత్రి సైనిక్ నవోదయ కోచింగ్ సెంటర్ ఇద్దరు విద్యార్థులకు సైనిక్ స్కూల్ లో సీట్లు సాధించడం జరిగింది. అనుభవజ్ఞులైన, సీనియర్ అధ్యాపకులు గునుకుల(మ్యాథ్స్) ఈశ్వరరావు సారధ్యంలో నిర్వహిస్తున్న శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ నందు ఇటీవల నిర్వహించిన సైనిక్ స్కూల్ అర్హత పరీక్షల్లో సెంట్రల్ సైనిక్ స్కూల్ కు ఆరుగురు విద్యార్థులు అర్హత సాధించగా, తెలంగాణ రాష్ట్ర సైనిక్ స్కూల్ కరీంనగర్ జిల్లాలో గల రుక్మాపూర్ సైనిక్ స్కూల్ నందు ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం జరిగింది. ఫిబ్రవరి 26 న ప్రవేశ పరీక్ష నిర్వహించగా, మార్చి 8 న విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు విద్యను అభ్యసిస్తున్న బొగ్గుల వాయుపుత్రారెడ్డి తండ్రి మహేందర్ రెడ్డి, కల్లూరు మండలం జిడిబి పల్లి విద్యార్థి, మోదుగు ప్రేమ్ కుమార్ తండ్రి రామకృష్ణ పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన విద్యార్థి సీట్లు సాధించినట్లు ఆయన తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. మాపై నమ్మకంతో కోచింగ్ సెంటర్ కు విద్యార్థులను పంపించిన తల్లిదండ్రులకు యాజమాన్యం, అధ్యాపక బృందం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి గురుకులాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలగా ఉన్న కరీంనగర్ జిల్లాలోని రుక్మాపూర్ పాఠశాలను సైనిక్ స్కూల్ గా మార్చడం జరిగిందని సెంట్రల్ డిఫెన్స్ అకాడమీ తో సంయుక్తంగా ప్రత్యేక నిధులు కేటాయించి నిర్వహిస్తున్న పాఠశాలని తెలిపారు. కేవలం పేద విద్యార్థుల కోసమే నిర్వహిస్తున్న ఈ సైనిక్ స్కూల్ నందు ఎస్సీ విద్యార్థులకు 75% రిజర్వేషన్ తో సీట్లు కేటాయించి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఓబీసీ విద్యార్థులకు 68%, ఓసి విద్యార్థులకు 80%, ఎస్టి విద్యార్థులకు 65% పరిమితి మార్కులతో రిజర్వేషన్లతో కూడిన అర్హత కలిగిన విద్యార్థులను ఎంపిక చేస్తారని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ సదవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్తులో మరెన్నో ఉత్తమ విద్యను అభ్యసించాలని కోరుతున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ కల్లూరు ,మొబైల్ నెంబర్ 9949462324 ను సంప్రదించగలరని కోరారు.

# వధూవరులకు ఎంపిపి ఆశీర్వాదం



**తల్లాడ, మార్చి 9 (మనం న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గోనా శ్రీను, కృష్ణవేణి దంపతుల కుమారుడు ఉపేంద్ర, అనూష వివాహ వేడుకలు గురువారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకకు తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, అన్నారు గూడెం భారత రాష్ట్ర సమితి గ్రామ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య సీనియర్ జర్నలిస్ట్ తాళ్లూరి దరగయ్య సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు సుంకర రోశయ్య పెద్ద వీరయ్య తోట శ్రీనివాసరావు గోపాలపేట సర్పంచ్ నల్లమోతుమోహన్ రావు తెలుగుదేశం మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం వీడీసీ ఛైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు పొన్నం కృష్ణయ్య హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## – సర్పంచ్ ఈవూరి సుజాత

**నేలకొండపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని చెరువుమాదారం సర్పంచ్ ఈఊరి సుజాత అన్నారు. మండలంలోని చెరువుమాదారం గ్రామంలో అంకమ్మ జాతర సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోటీలను గ్రామ సర్పంచ్ సుజాత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో జరిగే జాతరకు క్రీడా పోటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. క్రీడలు క్రీడాకారులు, ప్రజల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. చెరువుమాదారం గ్రామం కళా సాంస్కృతిక కార్యక్రమాలకు క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. ఇక్కడ నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారులను, కళాకారులను తీర్చిదిద్దిన ఘనత తమ గ్రామానికి దక్కిందన్నారు. ఆ స్ఫూర్తితోనే అంకమ్మ జాతర సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మూడు రోజులపాటు జరిగే ఎద్దుల బల ప్రదర్శన, కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కనమర్లపూడి పుష్పలత, సొసైటీ ఛైర్మన్ పగిడిపత్తి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ ఆకుల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ఈఊరి శ్రీనివాసరెడ్డి, కనుమర్లపూడి రాము, చంద్రయ్య, ఆకుల మల్లేశం, తిరుమలరెడ్డి, చీరల భాస్కరరావు, ధనలక్ష్మి, ఎం శివారెడ్డి పాల్గొన్నారు.



# కరోనా కార్టూన్ల బుక్ ఆవిష్కరణ

**ఖమ్మం, మార్చి 9 (మనం న్యూస్) :** ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ పై జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ వేసిన కార్టూన్ల పుస్తకాన్ని ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ రాష్ట్ర సంచాలకులు .కె .యస్ .ఆర్ .సి .మూర్తి గురువారం ఆవిష్కరించారు. కరోనా వైరస్ వల్ల మానవజాతి ఎలా ఉండాలి ఎలా జీవించాలి, దానిని ఎలా ఎదుర్కొనాలి అనే విషయాలను మనకు కళ్ళకు కట్టినట్లు .వెంటపల్లి సత్యనారాయణ చిత్రలేఖనం ద్వారా సుమారుగా వంద బొమ్మలతో మానవాళిని సజీవంగా వుండే విధముగా కార్టూన్లు వేసి ఎంతోమంది మన్ననలను పొందారని తెలిపారు.. వాటిని ఒక బుక్ రూపములో తీసుకరావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ యాస్మిన్ సుల్తానా మేడం , జాయింట్ డైరెక్టర్ ప్రవీణ ప్రభ, డిప్యూటీ డైరెక్టర్ సురేష్ బాబు, టిటి అండ్ ఎ జిఎస్ ఏ స్టేట్ ప్రధాన కార్యదర్శి పరుశురాం, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఖమ్మం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మోదుగు వేలాద్రి , ఎటిఓ విజయకుమార్ , ముర్తుజా హుసేన్ రవీంద్ర బాబు, ప్రవీణ్ పాల్గొన్నారు .

# కస్తూర్బాలో ఘనంగా వీడ్కోలు



**తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు బుధవారం 10వ తరగతి విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బాలికలకు వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జ్యోతి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మద్దినేని మధు కొమ్ము శ్రీను పాఠశాల ఎస్ఓ రమా కుమారి మాట్లాడుతూ బాలికలు విధులు రాణించి ఇంటర్నెట్ పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజ నిర్మాతలుగా బాధ్యత పోషించాలి...

## – కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు..



**దుమ్ముగూడెం, మార్చి 9 (మనం న్యూస్):** విద్యార్థులు సమాజ నిర్మాతలుగా బాధ్యత పోషించాలని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన వీడ్కోలు, క్రీడా దినోత్సవం వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి సమాజ సేవకుడి వంటి లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, స్థానికులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆదాయ వనరులను
# పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలి
### – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**సత్తుపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** పురపాలక సంఘం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి మున్సిపాలిటీలో ప్రత్యేక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సత్తుపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్యక్షతన గురువారం జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని 2023–24 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ రూ.77కోట్ల 20 లక్షలతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయో ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. గత సంవత్సరం నూతనంగా నిర్మించుకున్న మున్సిపల్ భవనంలో గత మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి రావడం జరిగిందని, ఇప్పుడు కూడా మున్సిపల్ భవనము నిర్వహణ చాలా చక్కగ నిర్వహించుకోవడం పట్ల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇంతకు ముందు శానిటేషన్ వర్కర్ల వేతనాలు తక్కువగా ఉండేవని 15 వేలకు పెంచడం జరిగిందని, శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు మున్సిపల్ నిదులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో 60 కోట్లను కేటాయించడం జరిగిందని, ఈ సంవత్సరంలో అభివద్ధి పనులను చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. సంవత్సరంలో సత్తుపల్లి పట్టణం రూపు రేఖలు మారిపోతాయన్నారు. బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిసరిగా గ్రీనరీకి వినియోగించాలని, గృహ, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ సత్తుపల్లి పురపాలక సంఘం చేపట్టిన ప్రత్యేక ప్రణాళికతో పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చొరవతో ఎక్కువ నిధులు సమకూర్చుకొని పట్టణాన్ని అభివృద్ధి పరచుకోవడం జరిగిందన్నారు. వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్టు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి పట్టణంలో అర్బన్ పార్కును కూడా ఏర్పాటు చేసుకొని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో ఉన్న వెశ్యకాంతంల చెరువును ట్యాంకబండ్గా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ చైర్పర్సన్ మహేష్, వైస్ చైర్మన్ సుజలారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, కమీషనర్ సుజాత, వార్డు కాన్సిలర్లు సమావేశంలో పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ యాత్రపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సమీక్ష
### – మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం



**ఖమ్మం, మార్చి 9 (మనం బ్యూరో) :** జిల్లాలో జరుగుతునన హాత్ సే హాత్ జోడో యాత్రపై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ సమీక్షించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పిసిసి సభ్యుల, బ్లాక్/ మండల/ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్షా సమావేశంలో గురువారం జరిగింది. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కిసాన్ సెల్ మండల అధ్యక్షులు,జిల్లా కార్యవర్గ సమావేశానికి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశా నికి, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్షుల,కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ జోడో యాత్రకు సంఘీభావంగా జరుగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ను రెండు(2)నెలల పాటు ప్రతి గడపకు వెళ్లి రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత తీయిసుకొనే నిర్ణయాలను వివరిస్తూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని విరివిగా చేయాలనిఆదేశించారు. ఇప్పటివరకు అన్ని మండలాలలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ఎన్ని గ్రామాలలో జరిగింది మండల కాంగ్రెస్ అధ్యక్షుల ద్వారా తెలిసికొని జరగని మిగతా గ్రామాలలో విరివిగా నిర్వహించాలని సూచించారు.

– హాత్ సే హాత్ జోడో యాత్ర అందరూ బాధ్యత గా చేయాలి

– జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేసి ప్రతి ఇంటికి రాహుల్ గాంధీ సందేశాన్ని వివరించాలి ..

– జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పార్టీ అన్ని విభాగాలు నియామకం చేయాలి...

– ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి ..

– ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ, ఎస్సీ కిసాన్ సెల్,మండల పార్టీ అధ్యక్షుల సమావేశంలో దిశా నిర్దేశం చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు...

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్ రాయల నాగేశ్వరారావు ,పుచ్చకాయల వీరభద్రం ,బైరెడ్డి మనోహర్ రెడ్డి ,శీలం ప్రతాప్ రెడ్డి ,మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా కిసాన్ కాంగ్రెస్,ఓబీసీ,యస్ సి సెల్ మండల అధ్యక్షులుకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# మహిళా హక్కులు, చట్టాలపై అవగాహన



**వైరా, మార్చి 9 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరా ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ లీగల్ అవేర్నెస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డబ్ల్యూ డి అండ్ సి డబ్ల్యూ ఏ సి డి పి ఓ ధనమ్మ, ఎంపీడీవో శ్రీదేవి ,వైరా మున్సిపాలిటీ కమిషనర్ అనిత ,వైరా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏపీ ఎం శ్యామ్ తో పాటు పలువురు పాల్గొని మహిళ యొక్క బాధ్యతలు, హక్కులు, చట్టాలు, పిల్లల పెంపకంలో మహిళ పాత్ర పై వివరించారు. భ్రూణ హత్యలు ,లింగ వివక్ష, బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల చట్టం, హిందూ వారసత్వ చట్టం, సమాన వేతన చట్టం, హెల్ప్ లైన్ నెంబర్లను వాటి ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాలతి. జీజా నబి సరిత పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు

# 12న పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం



**ఖమ్మం టౌన్, మార్చి 9 (మనం న్యూస్) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం వారి సహకారం తో మెడికవర్ హాస్పిటల్స్ హైదరాబాదు నుండి వైద్యనిపుణులు మన ఖమ్మం లో ఈనెల 12 ఆదివారం మయూరి సెంటర్ ఐ.యామ్.ఏ హాల్లో పుట్టిన పిల్లల నుండి 18 సంవ్చల వయస్సు గల పిల్లల వరకు ఉచిత గుండె వైద్యశిబిరాని నిర్వహిస్తున్నామని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పిడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆశిష్ సప్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఈ వైద్య శిబిరం ఉ. 10:00 గంచ్ల నుండి మ. 2:00 గంచ్ల వరకు ఉంటుంది కాబట్టి అపాయింట్మెంట్ కొరకు ఈ క్రింది నెంబర్ ( 040 – 68334455 ) సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు . పిల్లల్లో పెదవులు మరియు గోర్లు నీలం రంగులో మారటం , శ్వాస తీసుకోవడం ఇబ్బంది లేదా శ్వాస తీసుకోకపోవడం / అలసట , పునరావృత శాసకోశ ఫిర్యాదులు , పాలు తాగేటప్పుడు చెమట పట్టడం , అసాధారణ గుండె కొట్టుకోవడం , నవజాత శిశువులలో గుండె సమస్యలు , తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు , గుండె దడ , ఛాతి నొప్పి , మైకంగా ఉండటం , కాళ్ళలో వాపు , ఇంతక ముందు ఏమైన గుండె సమస్యలు మరియు పైన పేర్కొన్న లక్షణాలు ఉన్న పిల్లలకు ఈ ఉచిత వైద్య శిబిరం మంచి అవకాశం కావున పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

# ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి
### – సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు భూక్య రమేష్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం డిపో పరిధిలో పనిచేస్తున్న డ్రైవర్ల హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భుక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో అద్దె బస్సు డ్రైవర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా అద్దె బస్సులు నడుపుకుంటూ సుమారు 20 సంవత్సరాల నుండి శ్రమ చేస్తున్న డ్రైవర్లకు, హెల్పర్లకు సరైన వేతనం లేక , చాలీచాలని జీతాలతో కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందన్నారు. ఒకవైపు ఆర్టీసీ యాజమాన్యం పని ఒత్తిడి , మరోవైపు అద్దె బస్సు యాజమాన్యాలు వేతనాలు సరిపడ ఇవ్వక ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలపై దశల వారిగా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్స్ , హెల్పర్స్ యూనియన్ నాయకులు కత్తి నరసింహ, గిరిబాబు, రాము, శ్రావణ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాయల పోరాటం యువతకు ఆదర్శంగా నిలిచింది: ఎంపిపి మంగీలాల్



**తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ రాయల నాగేశ్వరావు మృతి చెందడం మండల ప్రజలకు తీరని లోటుగా ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతినీ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో మృతదేహాన్నీ సందర్శించి వారికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ రాయల కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం నిరంతరంగా శ్రమించారని, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరంగా పోరాడారనీ, ప్రజలలో నిరంతరం చైతన్యాన్ని కల్పించడం కోసం అనేక కార్యక్రమాలు,ఉద్యమాలు,సభలు రాయల నాగేశ్వరరావు నిర్వహించారనీ, గ్రామపంచాయతీ సర్పంచ్ గా విధులు సక్రమంగా నిర్వహిస్తు అభివృద్ధిలో మండల గ్రామాలకు ఆధర్శంగా నిలిచారని,వారీ వారీపోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత వారి ఆశయాల కోసం నిరంతరంగా శ్రమించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల స్థానిక ఎంపిటిసీ సభ్యులు వెంకటేశ్వరరావు, మండల బిఆర్ స్ నాయకులుపాల్గొన్నారు.

# జటాజూటం బహుకరణ



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 9 (మనం న్యూస్) :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి మూలవిరాట్ కు రెండు కేజీల వెండితో చేయించిన జటాజూటమును భక్తులు స్వామి వారికి బహుకరించారు. గురువారం అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు జంగాల సత్యనారాయణ స్వామి, కుటుంబ సభ్యులు జంగాల వంశీకృష్ణ దంపతులు వెండి జటాజూటమును ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. మా ఇష్ట దైవం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి కరుణతో మేమందరం ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉన్నామన్నారు. మా తండ్రి సత్యనారాయణ స్వామి, కోరిక మేరకు స్వామివారికి రెండు కేజీల వెండితో జటాజూటమును బహుకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పీవీ రమణ, సంపత్ కుమార్, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు ఇష్టపడి చదవాలి : కలెక్టర్ కె.శశాంక




మహబూబాబాద్, మార్చి 9 (మనం ప్రతినిధి): కన్న కలలు సార్ధకం చేసుకోవాలంటే ఇష్టపడి చదవాలని, లక్ష్యం రూపొందించుకొని అత్యధిక మార్కులు సాధించి పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక విద్యార్థిని, విద్యార్థులకు ఉద్భోధన చేశారు.గురువారం పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో ద్వితీయ ఇంటర్ పరీక్షల ఫలితాల సాధింపు ప్రణాళిక పై ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ స్ఫూర్తి దాయక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని మార్కుల రూపంలో బహిర్గత పర్చాల్సి ఉంటుందన్నారు పిల్లలు విద్యలో ముందుంటే తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారంటే ఉపాధ్యాయులు కూడా గర్వంగా ఫీల్ అవుతారని తెలిపారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి ముందుగా గుర్తింపు తీసుకొస్తుందని ఇంటర్ విద్య విద్యార్థి దశను ముందుకు తీసుకెళ్తూ విద్యపై పట్టు సాధించేలా చేస్తుందన్నారు.డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి అవగాహన ఉంటుందని, సమాజంలో చదువుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందుతారన్నారు.ఈ స్థాయి కి చేరుకోవాలంటే విద్యపై కసి పెంచుకోవాలని, ఆరోగ్య పరంగా , అవసరమైన మేరకు నిద్ర పోతూ ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాలను అవలీలగా సాధించగలుగుతామన్నారు.అవసరమైన మేరకు చదువుతూ, చదివినవి గుర్తుండి పోయేలా వ్రాసుకోవడం ప్రాక్టీస్ చేసుకుంటే గుర్తుంటాయన్నారు. ఫలితాలు ప్రకటించిన రోజున మార్కులు చూసుకుంటూ ఇంకా బాగా చదివితే బాగుండు అనుకుంటామని గడచిన సమయం తిరిగి రాదన్నారు. ఆలోచించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి సత్యనారాయణ, టీ ఎస్.డబ్ల్యూ,ఆర్.ఎస్. ప్రిన్సిపల్ రూపా దేవి, విద్యాశాఖ అధికారులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

### – పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



**మహబూబాబాద్ టౌన్, మార్చి 9 (మనం న్యూస్) :** ఇనుగుర్తి మండలం గ్రామంలో జరిగిన శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన... మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్. అనంతరం ఇనుగుర్తి గ్రామానికి చెందిన జి.మహేందర్ మృతి చెందగా విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వద్దిరాజు కిషన్ , జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల గ్రామ భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు

# విద్యా సదస్సును విజయవంతం చేయాలి

### – టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య

### – పాఠశాలల పరిరక్షణకై నిరంతర పోరాటం : మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్

**పెద్దవంగర, మార్చి 9 (మనం న్యూస్) :** ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం ఈనెల 11న విద్యా సదస్సు ను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య పిలుపునిచ్చారు, గురువారం రోజున మండల కేంద్రం ఎమ్మార్సీ భవనంలో మండలాధ్యక్షులు చిక్కాల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సోమారపు ఐలయ్య మాట్లాడుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్దనాగారం స్టేజి వద్ద కేకేఎస్ గార్డెన్ లో నిర్వహించే విద్యా సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు, ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై మరియు పాఠశాల అభివృద్ధి పరిరక్షణ కోసం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేస్తున్నామని తెలియజేశారు, ఈ సదస్సులో రాజకీయ ఆర్థిక విధానాలు, భారతదేశ భవిష్యత్తు అనే అంశంపై వేణుగోపాల్ వీక్షణం పత్రిక సంపాదకులు మరియు భారతీయ విద్యా విధానంప్రస్తుత ధోరణులు అనే అంశంపై సెంట్రల్



యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రసంగం ఉంటుందని తెలిపారు, ఈ సదస్సుకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యావేత్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, సురేష్, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మురళి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



**తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్) :** విద్యార్థులు చిన్నప్పటి నుండే అన్ని రంగాల్లో రాణించాలని అమ్మాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జెల్లా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అమ్మాపురం జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా జంపన్న, జిల్లా విద్యాశాఖ అధికారిగా కుమారి పాయవ్ వ్యవహరించారు. సుమారు 31 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు ఎస్ఎంసి చైర్మన్ కళ్యాణి శ్రీనివాసులుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శేషవల్లి, మంజుల, రజాబేగం, కల్యాణి, సంగీత, వీరన్న, రామస్వామి, లక్ష్మయ్య, నాగరాజు మరియు ఆఫీస్ సబార్డినేట్ విజయ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పిల్లలకి లాభదాయకం

### – తక్కువ ఖర్చుతో ఎక్కువ న్యూట్రిషన్



**డోర్నకల్, మార్చి 9 (మనం న్యూస్) :** డోర్నకల్ మండలం కన్నెగుండ్ల గ్రామం లోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికార సంబంధిత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలు ఏర్పాటుచేసి ఇందులో ఎక్కువ ప్రోటీన్స్ కలిగి ఉంటాయని వీటిని ఆహారంగా తీసుకోవాలని,తక్కువ ఖర్చుతో ఎక్కువ న్యూట్రిషియన్స్ లభిస్తాయని, పౌష్టికాహారం పిల్లలకు లాభదాయకమని పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ డిపార్ట్మెంట్ వెంకన్న ,రమేష్, ఉపసర్పంచ్ గడ్డం లక్ష్మయ్య, కార్యదర్శి రమణమూర్తి,అంగన్వాడి టీచర్ రోజా, నిమ్మల కోటేశ్వరరావు,రజిత, పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### – ఆర్డిఓ ఎల్ రమేష్ బాబు

**తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్) :** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తొర్రూర్ ఆర్డీవో ఎల్ రమేష్ బాబు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరు మండలంలోని ఎంపీడీవో,తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను తాసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో సింగారపు కుమార్ లతో కలిసి ఎంపీడీవో సమావేశం మందిరంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు , అన్ని మూలాలకు స్త్రీ ఏ ప్రధానమని ఆయన అన్నారు. మహిళలు విద్య ఉద్యోగ ఉపాధ్యాయ రంగాలలో అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే దేశాభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత, ఎంపీడీవో కార్యాలయ టైపిస్టు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, శోభ, చిత్రాంజలి,ఫీల్ అసిస్టెంట్లు రజిత,పద్మ,ఉమా, సరిత, యాకమ్మ వీఆర్ఏలు నర్మదా, ఉపేంద్ర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, పంపిణి కార్యక్రమం

**తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్) :** డ్వాక్రా ఐకెపి ఆధ్వర్యం లో అమ్మాపురము గ్రామము మహిళ డ్వాక్రా సంఘం లోనున్న నిరుద్యోగ గృహిణి లకు నెల రోజులు శిక్షణ తో పాటు భోజన కల్పించడం జరిగింది.ఈ కుట్టు మిషన్ శిక్షణ లో వివిధ రకాల తో కటింగ్,అనేక డిజైన్ లతో కుట్టడం నిర్పించడం జరిగింది. దీని ద్వార ప్రతి మహిళ ఉపాధి తో పాటు వారి లో ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది.శిక్షణ లో చివరి రోజైన ఈ రోజు 50 మంది మహిళ లకు ఉచిత కుట్టు మిషన్ లు అమ్మాపురము రైతు వేదిక లో పంపిణి,చేయడం ,జరిగింది. శిక్షణ,మిషన్ లు తీసుకున్న మహిళ లు సంతోషముని వ్యక్త ఫర్చడం జరిగింది. కార్యక్రమం లో అధికారులు,గ్రామ ప్రజా ప్రతినిధులు,, గ్రామస్తులు, మహిళ సంఘ అధికారులు,మహిళ సంఘము లో గల మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర, మార్చి 9 (మనం న్యూస్) :** నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన పిల్లల రాజు ను మర్యాదపూర్వకంగా వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు, ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారు వెంకన్న, మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, గ్రామ యూత్ నాయకులు శివరాత్రి సంపత్ కుమార్, దంతాలపల్లి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# సమస్యల పుట్టగ గోపాలపురం గ్రామ పంచాయతీ

### – పాఠశాలలో నీళ్ళు తాగలేక పక్క ఇళ్ళల్లో అడిగి తాగుతున్న విద్యార్థులు
### – 9 నెలలగా స్వీపర్ కు జీతాలు ఇవ్వని వైనం
### – కుప్పలు తెప్పలుగా రోడ్లపై రాళ్ళు మట్టి పోసిన పట్టించుకోని సిబ్బంది

**గార్ల, మార్చి 9 (మనం న్యూస్)** : గార్ల మండల పరిధిలోని గోపాలపురం గ్రామ పంచాయతీ సమస్యల పుట్టగా తయారైయిందని గ్రామ వాసులు ఆరోపిస్తున్నారు. గురువారం నాడు స్దానిక గోపాలపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్యదర్శిని ఆగ్రామ వాసులు ప్రశ్నించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీళ్ళ ట్యాంక్ లు ఉన్నప్పటికీ వాటిని శుభ్రం చేయకపోవడంతో చిన్న చిన్న పురుగులు నలతలు వస్తుండటంతో విద్యార్థిని విద్యార్థులు పక్కన ఉన్న ఇళ్ళల్లకు వేళ్ళి తమ దాహర్తిని తీర్చుకునే పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు వాపోయారు.పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ కు గత 9 నెలలగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జీతం ఇవ్వడం లేదని దానితో ఆ స్వీపర్ బడికి రానప్పుడల్లా తామే ఊడ్చుకోవలసి వస్తుందని విద్యార్థులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అన్నంలో పురుగులు వస్తున్నాయని పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు అన్నారు.గ్రామంలో కొంత మంది రోడ్లపై రాళ్ల పట్టి పోయడం వలన వాహన దారులకు సమస్యలు తలుతున్నాయని కార్యదర్శికి పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామ వాసులు తెలిపారు. కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీకి



వర్కర్ల జీతం, శానిటేషన్, ట్రాక్టరు మేంటినన్స్ కొరకు ఒక లక్ష ముప్పై వేల రూపాయలు వచ్చిన ఇంత వరకు పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ కు జీతం చెల్లించకపోవడం సోచనీయమని గోపాలపురం ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి పేర్కొన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి గోపాలపురం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని గ్రామ వాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి, గ్రామ వాసులు ఇమ్మడి గోవింద్, శంకర్, నవీన్, మహేష్ తదితరులు ఉన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్

**మహబూబాబాద్ టౌన్, మార్చి 9 (మనం న్యూస్)** : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫుడ్ పాయిజనై 40 మంది విద్యార్థినిలు వాంతులు వీరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది.విద్యాలయంలో రాత్రి భోజనం చేసిన టమాట కూర వికటించి ఫుడ్ పాయి జాన్ కావడంతో విద్యార్థినిలు వాంతులు వీరోచనాలతో రాత్రి నుంచే తీవ్ర అస్వస్థతకు గురై ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలకు విషయం బయటకు రానివ్వకుండా విద్యాలయంకు వైద్యులను తీసుక వచ్చి గుట్టుగా వైద్యం అందించిన విధ్యాలయా నిర్వాహకులు. విద్యార్థినిల అస్వస్థతకు గురైన విషయం బయటకు పొక్కడంతో విద్యలయ విధ్యాలయ ప్రిన్సిపల్ భవానీ హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించి విద్యార్థినిలకు చికిత్స చేయుస్తున్నారు. విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని తెలియడంతో తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆచరణలో పెట్టడం లేదని ఇలా తరచు జిల్లా గురుకులాల విద్యార్థినిలు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురావడంతో విద్యార్థి సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆందోళన చెందవద్దని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు జిల్లా ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను పరామర్శించి విద్యార్థినిలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.





## విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకొని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని కోరిన ఎం ఎల్ ఏ శంకర్ నాయక్ ఎమ్మెల్యే గారి వెంట ఎం.డి.ఫరీద్ గారు, గద్దె రవి, నాయిని రంజిత్, సూదగని మురళి, గుండా రాజశేఖర్, గుదే వీరన్న,మంగళంపెల్లి రాజకుమార్, మందుల రఘు, శరత్ మరియు తదితరులు ఉన్నారు.

# చిట్యాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**పెద్దవంగర, మార్చి 9 (మనం న్యూస్)** : ఈ సృష్టిని ఆస్వాదించాలంటే కంటిచూపు ఎంతో ముఖ్యమని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఎంపీపీ రాజేశ్వరి అన్నారు, గురువారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, అనంతరం మహిళా సాధికారతే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల శిక్షణ ఇస్తుందని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను పరిశీలించి మహిళలతో కలిసి ముచ్చటించారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు, ఈ



కార్యక్రమంలో ఏపిఎం నరేంద్ర కుమార్, ఏఈఓ మానస, సీసీ సుధాకర్, సిఏలు అనపురం మమత, యాసారపు వీరస్వామి, విద్యా కమిటీ చైర్మన్ ఆకుతోట జ్యోతి, పిఈటి గీత, ట్రైనర్ తగురు శ్రీలత, వార్డు సభ్యులు ఆవుల వసంత, కొమరవెల్లి, మమత గట్ల సాయి, శారద, సంధ్య సుమలత, రోజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధార్‌ను అప్‌డేట్ చేయించుకోవాలి : కలెక్టర్



**మహబూబాబాద్, మార్చి 9 (మనం ప్రతినిధి):** 2016 కు ముందు ఆధార్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ మరొకసారి వివరాలను సరిచూసుకొని అప్డేట్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. గురువారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆధార్ అప్డేట్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు ఫింగర్ ప్రింట్ ఉండనందున వారి డేట్ అఫ్ బర్త్ తో తల్లిదండ్రుల ఫింగర్ ప్రింట్స్ తో ఆధార్ కార్డు పొందుతారని ఐదు సంవత్సరముల తర్వాత ఆధార్ కార్డును పిల్లల ఫింగర్ ప్రింట్ తో అప్డేట్ చేయించుకోవాలని తెలియజేశారు.ఆసుపత్రులలో పిల్లలు జన్మించినప్పుడే కెసిఆర్ కిట్ మంజూరి లో ట్యాబు ద్వారా పోర్టల్ లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందని అందులోనే ఆధార్ ప్రక్రియ కూడా నమోదు చేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరంల దాటిన పిల్లలను మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పిల్లల ఆధార్ కార్డును అప్డేట్ చేయించి స్కూల్లో ఒకటవ తరగతిలో చేర్పించాలన్నారు. అలాగే ప్రైమరీ పాఠశాలలో విద్యానిభ్యసిస్తున్న పిల్లల ఆధార్ రీ అప్డేట్ అయినదా లేదా పరిశీలించుకోవాలన్నారు. ఆధార్ అప్డేట్ పై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని మహిళా సంక్షేమ అధికారులకు విద్యాశాఖ అధికారులకు సూచించారు.ఆధార్ అప్డేట్ ప్రక్రియ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పూర్తి చేసినట్లు చెప్పారు. ఆధార అప్డేట్ పై ప్రజలందరికీ తెలిసే విధంగా పత్రికలలో కేబుల్స్ లో విస్తృత ప్రచారం చేయాలని డిపిఆర్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఏ ఎస్ పి చెన్నయ్య డిడబ్ల్యుఓ వరలక్ష్మి డిఎంహెచ్వో హరీష్ రాజు ఈడీఎం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**మహబూబాబాద్ టౌన్, మార్చి 9 (మనం న్యూస్)** : మహబూబాబాద్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్. నేడు



మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పట్టణం –16,మహబూబాబాద్ మండలం–16, గూడూర్ మండలం–13, నెల్లికుదుర్ మండలం – 25, మరియు కేసముద్రం మండలం – 23 మొత్తం 97 మంది బాధితులకు మంజురైన మ్ఫు ఒక్క లక్షల పదకొండు వేల రూపాయల (31,11,000) చెక్కులను అందచేసారు.ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాదులకు, పేదలకు ఆదుకోవడం కోసం సిఎం కెసిఆర్ లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని. దేశం లో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రము లో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్)** : సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని బంజారా నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిజన మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ....మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీలు ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కుంటూ ముందుకు సాగాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో మహిళలే అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు.మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు.ప్రతీ ఆరు నెలలకు ఒకసారి మహిళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. మహిళలకు 33 శాతం నుండి 50 శాతం వరకు రిజర్వేషన్ కల్పించేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. సమాజంలో ఆడ, మగ అని తారతమ్యం లేకుండా పిల్లలను పెంచాలని చెప్పారు. జిల్లాలో 50 శాతంకు పైగా మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని, వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని మహిళా అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు.మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ, న్యూట్రిషన్ కిట్తో పాటు వడ్డీలేని రుణాలను ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం గర్వకారణం అని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత జైసింగ్, స్థానిక మహిళలు ఝాన్సీ, రజినీ, కమలి, రాధిక, లక్ష్మి, సుజాత, బుజ్జి, పద్మ, జీజా పాల్గొన్నారు.

